జోగన్‌పల్లిలో గంగపుత్ర సభ్యులతో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

## ఆశీర్వదించి గెలిపించండి

### ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

కోరుట్ల రూరల్, నవంబర్ 26 : కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన తనయుడు డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను ఆశీర్వదించి.. భారీ మెజార్టీతో గెలిపించండి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మండలంలోని జోగన్‌పల్లి గ్రామంలో పలు కులసంఘాల సభ్యులను కలిసి ఆదివారం విజ్ఞప్తి చేశారు. గ్రామంలో గంగపుత్ర, యాదవ, రజక, ముదిరాజ్, మాల, మాదిగ, శాలివాహన, విశ్వబ్రాహ్మణ సంఘాల సభ్యులను కలిసి పలు సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారిని అభ్యర్థించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ నాయకులు, సహకార సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపేటకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చా

రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మల్లాపూర్, నవంబర్ 26: తాను పుట్టి పెరిగిన రాఘవపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రాఘవపేట గ్రామంలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పల్లెలన్నీ పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందాయని, ఎన్నికల వేళ గ్రామాలకు వచ్చిపోయే బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకుల మాయమాటలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తన కుమారుడు సంజయ్ కల్వకుంట్లను ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఇక్కడ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, సర్పంచ్ నత్తి లావణ్య, ఉపసర్పంచ్ అమీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యంగ దినోత్సవం

కోరుట్ల, నవంబర్ 26: భారత రాజ్యంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన ఘన నివాళులర్పించారు. ఇక్కడ బాలల సంక్షేమ సమితి సభ్యుడు వొటారికారి శ్రీనివాస్, లైబ్రరీ కమిటీ అధ్యక్షుడు చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు సుతారి రాములు, సీపీఐ పట్టణ కార్యదర్శి ఎన్నం రాధ, లైబ్రేరియన్ ఎండీ చాంద్ ఉన్నారు.

## సీఎం కేసీఆర్ సభకు భారీగా తరలివెళ్లిన ప్రజలు

సారంగాపూర్, నవంబర్ 26: జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని ఆయా గ్రామాల నుంచి వాహనాల్లో భారీగా జనం తరలివెళ్లారు. సీఎం సభకు తరలివెళ్లిన వారిలో ఎంపీపీ కోల జమున, జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, జిల్లా కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు గుర్రాల రాజేందర్ రెడ్డి, నారాపాక రమేశ్, ప్రధాన కార్యదర్శులు తోడేటి శేఖర్ గౌడ్, శీలం రమేశ్, ఉపాధ్యక్షులు రామకిష్టు గంగాధర్, శ్రీనివాస్‌రావు, మండల రైతుబంధు సమితి కన్వీనర్లు కోల శ్రీనివాస్, మేరుగు రాజేశం, విండో చైర్మన్లు గురునాథం మల్లారెడ్డి, ఏలేటి నర్సింహారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో యువకుల చేరిక

మెట్‌పల్లి రూరల్: బీఆర్ఎస్‌లో చేరిన బండలింగాపూర్ యువకులతో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 26: బండలింగాపూర్ గ్రామంలోని పలువురు బీజేపీకి చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం మెట్‌పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన బీజేపీ యువకులు బండి రమేశ్, పిట్ట అక్షయ్, ముదాం భరత్, మర్రి మనోజ్, పదాల రిషిక్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా డా. సంజయ్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో తాము చేసిన అభివృద్ధి పనులు, అమలవుతున్న సంక్షేమ పథకాలతో పాటు మళ్లీ అధికారంలోకి వస్తే చేయబోయే పనులను వివరిస్తున్నామన్నారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం అబద్ధపు ప్రచారాలు చేస్తూ విమర్శలకే పరిమితమవుతున్నారని పేర్కొన్నారు. యువత గ్రహించి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. యువతకు వృత్తివిద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ, ఉపాధి కల్పనకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఇట్టెడి భూమారెడ్డి ఉన్నారు.

# బీఆర్ఎస్ ప్రచారానికి విశేష స్పందన

మెట్‌పల్లి రూరల్: ఆత్మకూర్‌లో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే సతీమణి సరోజ

23వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్‌వై నేత శ్రీనివాస్

- బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించి ఓటు అభ్యర్థిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 26: కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు మద్దతుగా ఆ పార్టీ నాయకులు చేపడుతున్న ప్రచారానికి ప్రజలు విశేషంగా ఆకర్షితులవుతున్నారు. కాగా ఆదివారం ఆత్మకూర్ గ్రామంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు సతీమణి సరోజ ఇంటింటి ప్రచారం చేశారు. ఆమె వెంట సర్పంచ్ చౌటపల్లి లావణ్య, ఏఎంసీ చైర్మన్ జరుపుల భారతి, నాయకులు చౌటపల్లి అంజయ్య, గంగుల బలరామ్మూర్తి ఉన్నారు.

### వర్షకొండ గ్రామంలో సంజయ్ సోదరి

ఇబ్రహీంపట్నం, నవంబర్ 26: వర్షకొండ గ్రామంలో డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సోదరి సమత ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామంలోని ఓ వృద్ధుడికి డమ్మీ ఈవీఎం ద్వారా కారు గుర్తుకు ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ దొంతుల శ్యామల, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పొన్‌కంటి వెంకటి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తోకల శేఖర్, నాయకులు తుక్కారాం, చిన్నరాజన్న, సునీత్‌రావ్, శ్రీనివాస్‌రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మెట్‌పల్లి పట్టణంలో శ్రేణులు..

మెట్‌పల్లి, నవంబర్ 26: పట్టణంలోని పలు వార్డుల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆ పార్టీ సీనియర్ నాయకుడు సత్యనారాయణ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. యువకుడు, ఉత్సాహవంతుడు, సేవాతత్పరుడైన డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే ప్రజలకు మరింతగా సేవలు అందిస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పూదరి సుధాకర్‌గౌడ్, ఒజ్జెల బుచ్చిరెడ్డి, గంగాధర్, చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, ఎండీ జావిద్, ఆకుల ప్రవీణ్, పొన్నం శ్రీనివాస్‌గౌడ్, నవాబ్, ప్రణయ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

### కోరుట్లలో ప్రజాప్రతినిధులు, నాయకులు

కోరుట్ల, నవంబర్ 26: పట్టణంలోని పలు వార్డుల్లో ఆదివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు మద్దతుగా ఆ పార్టీ శ్రేణులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే స్థానిక నాయకుడు డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ కౌన్సిలర్లు జిందం లక్ష్మీనారాయణ, ఆడెపు కమల-మధు, పేర్ల సత్యం, లోకిని వెంకి, నాయకులు కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, చిత్తారి ఆనంద్, తదితరులున్నారు.

### మెట్‌పల్లిలో మున్సిపల్ చైర్‌పర్సన్

మారుతీనగర్, నవంబర్ 26: పట్టణంలోని పలు వార్డుల్లో సంజయ్ కల్వకుంట్లను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 19వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, 23వ వార్డులో కౌన్సిలర్ ఒజ్జెల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌వై నేత ఒజ్జెల శ్రీనివాస్ యువజన సంఘాల సభ్యులతో కలిసి ఇంటింటికీ వెళ్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమాల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు రాణవేని సత్యనారాయణ, యువజన సంఘాల నాయకులు శివచరణ్, గంగరాజు, వేణుగోపాల్, సాయి, చరణ్, శేఖర్, నరేశ్, వెంకటేశ్వర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### మల్లాపూర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు

మల్లాపూర్, నవంబర్ 26: మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాల్లో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లకు మద్దతుగా ఆయా గ్రామాల బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా కారు గుర్తుపై ప్రజలు ఓట్లు వేసి సంజయ్‌ని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: ఐదో వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు

మల్లాపూర్: దుర్గమ్మకాలనీ వాసులకు మ్యానిఫెస్టో పత్రాలను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు